# సంస్కారం

దార్ల తిరుపతిరావు





'ఆప్ హీ కే గీత్'లో లత కంఠం విన్పించనీయకుండా కిశోర్ గోలెత్తిం చేస్తున్నాడు. దాంతోపాటు నా స్వరం కూడా కలిసి పాడ్తూ కిటికీ దగ్గిర కొచ్చాను. ప్రకృతి పరిశీలననేది నాకు చాలా ఇష్టం కాని 'ఆ యిష్టానికి' మా ఆవిడకీ అసలు పడదు. ప్రకృతి పరిశీలనలోపడి క్రింద ఏమైనా 'స్నాన

దృశ్యాల్నే' మైనా చూస్తానేమో నని మా ఆవిడ భయం–చుట్టూ చూసాను క్రిందకి, మా ఆవిడ కన్పించలేదు. కిటికీకి మరీ దగ్గర కొచ్చాను. చుట్టూ మరోసారి పరకాయించి చూసాను. 'స్నాన దృశ్యాల్లాంటి' వేమీ లేవు. పర్వా లేదను కున్నాను.

అది మేడమీద గదేమో సగం వీధికి పైగా కన్పిస్తూంది. మిగతా దృశ్యం కూడా కన్పించును కాని అక్కణ్ణించా వీధివంపు తిరిగింది. మళ్ళీ ప్రకృతి రసాస్వాదనలో పడ్డాను ఓసారి నేనిలా చూస్తుండగానే పరషించి వోయేసరికి ఎప్పుడొచ్చిందో మా ఆవిడ గభాల్ని తలుపులు మూసింది. చప్పుడుకి 'ఏమిటని' చూసాను. ఆవిడ రూపం చూసేసరికి నాకు భయమేసింది "బుద్ధుండక్కర్లా. బయ టెవరైనా చూస్తే ఏమనుకుంటారు? అసలు ఆవిడ చూస్తే ఏమవుతుంది?" అని నానా దులుపులు దులిపేస్తుంది నాకేమీ అర్థం కావడంలేదు. ఏమిటో చూద్దామని మళ్ళీ కిటికీ దగ్గర కెళ్ళబోయాను. గభాల్ని వెనక్కిలాగింది "అబ్బా, రత్నంస్నానం చేస్తుందండీ" అంది తలకాయ పట్టు కుంటూ. అప్పటిగ్గాని నేను చేసిన తప్పు నాకిర్ధం కాలేదు. అప్పట్నుంచీ అది ప్రొద్దున్నే నన్ను లేవనీయదు. లేస్తేగబాల్ని కిటికీలు మూసేసి క్రిందికి దింపేస్తుంది నన్ను జ్ఞాపకం వచ్చి నవ్వుకున్నాను.

రేజర్ సెట్లో అన్ని పరికారాలూ తీసి సబ్బు మొహానికి పెట్టూ వీధిలోకి చూస్తు న్నాను. దృశ్యం ఎప్పుడూ ఉన్నదైనా నాకు విసుగనిపించదు. నాకు అలవాటు ముందుగా నాగరాజు దంపతుల్ని. రాజారావు దంపతుల్ని చూడ్డం. క్రొత్త సంసారాలే. రెండూను....రోజూ చూస్తూనే ఉంటాను. హడావిడిగా కన్పిస్తూంటారు వాళ్ళు. రోజూ విచిత్రంగా చూస్తుంటాను.

అప్పుడే నాగరాజు లేచినట్టున్నాడు రిక్షా తీసాడు తుడవటానికి. వాడు రిక్షా తొక్కుతుంటాడు. నూకాలు పరుకులు పట్టుకొచ్చినట్టుంది చిల్లర కొట్లోంచి. గబగబా వంటింట్లో పెట్టివచ్చి కొంగుతో తెచ్చిన బియ్యం నేల్ని వంపేసి ఏరుతుంది. అది దూది మిల్లులో పని జేస్తుంది. ఎందుకోదాన్ని చూసినపుడల్లా 'మూర్తీ భవించిన ఆంధ్రత్వం' గుర్తు కొస్తుం టుంది. ముక్కుకి వొకవైపు నత్తు ఒక వైపు ముక్కుపుడక, రెండూ ఇత్తడివే. మొహానికి అమ్మవారిలా యింత బొట్టు. చాలా భయంకరంగా ఉంటుంది. కాళ్ళకి మెట్టెలు, కడియాలు రెండూ సంతలో కొన్న పట్టేపే అయినా అది 'చక్కగా' అలంకరించుకొన్నట్టనిపిస్తుంది .... నాగ రాజు బండి తుడుస్తున్నాడు. వాడికి రిక్కారు కట్టబనీను తప్ప వంటి మీద

మరో గుడ్డ నే నెప్పుడూ చూసెరగను.... వాడిది కండలు తిరిగిన శరీరం....తిండి కూడా అలానే తింటాడేమో....సరైన జంటనిపిస్తుంటుంది....ప్రక్క గుడిసెల్లో కూడా అలాంటివాళ్ళే అయినా ఈజంటను చూస్తే చాలా హుషారు ఉంటుంది నాకు. యిటు వైపు రాజారావు దంపతులు.... వాళ్ళకీ, వీళ్ళకీ గోడ అడ్డు. రాజారావుని చూస్తే నవ్వొస్తూంటుంది....ఎండి పోయిన గుండెలు....చూడ్డానికి బావుంటాయని, చాతీమీద మూడు జతల ఎముకలు ముందుకు తోసుకొచ్చి. కడుపు కొంచ బూరెల్లాంటి బుగ్గలు. ఒంటినిండా సొమ్ము. కూస్తో బంగారం. ఆవిడ్ని నేత చీరలలో తప్ప చూళ్ళేదు....మా ఆవిడ చెప్పడ మేమిటంటే "అతనికేం లేక పోతే మామగారే చదివించి, పిల్లను అంటే లక్ష్మిని కట్టబెట్టారనీ, కట్నం లేకుండా చేసుకున్నాడని. అస్తమానం రాజారావు 'లేమి'ని చెప్పుతుంటుందనీ" సూక్ష్మంగా తెల్సిన విషయాలివి....అంటే వాళ్ళకి బాగా డబ్బుందని అర్థమవుతుంది.... 'మరెలా భరిస్తున్నాడో రాజారావీమెను' అనుకున్నాను.

---

సంస్కారం చదువులో అంతస్థులో వుండదు. నిస్స్వార్థపూరిత మైన మనసులో వుంటుంది!

---

బొరియలా ఉంటుంది. కడుపు లోతు, అతని కళ్లు చూస్తే తెల్సిపోతుంది. కళ్లు కూడా లోతే, పోతే మొహం మాత్రం పర్వాలేదనిపిస్తుంటుంది, అర్భకుడు.... యిలాంటివాడు బి ఏ ఎలా పాసయ్యాడో, అంత ఆఫీసులో ఎలా పనిచేస్తున్నాడో నాకంతుపట్టని విషయం. అసలు విషయం 'లక్ష్మిని' ఎలా భరిస్తున్నాడో అనేది. ఇహ లక్ష్మీ రాజారావుని చూస్తే నాకు చాలా ఆశ్చర్యమనిపిస్తుంది, రాజారావుకి పూర్తి వ్యతిరేకి. కొస్త స్థూల కాయురాలు....

సబ్బుబాగా నురుగొచ్చింది, రేజర్‌లో బ్లేడుంచాను

"కాఫీ అక్కడ పెట్టాను, చల్లారి పోయిందని తర్వాత గొడవ పెడ్తే చెప్పె పెట్టేది లేదు' హెచ్చరించింది మా ఆవిడ. త్రుళ్ళిపడ్డాను, గబాల్ని కాఫీ తీసి నురుగు గ్లాసు కంటుకోకుండా చప్పరిస్తున్నాను క్రిందనించి మాటలు విన్పిస్తున్నాయి. చూశాను,

"నా యాలా కూడెదకావా ఎట్టవే' అంటున్నాడు నాగరాజు. వాడెప్పుడూ

'నాయల' మాట తోడు తెచ్చు కుంటా డెప్పుడూ....వాడు నెల్లూరు పైడువాడు నూకాల్దీవూరే. నాగరాజుకు తల్లెవరో తండ్రెవరో తెలీదు. ఈ వూరొచ్చేసిన క్రొత్తలో రిక్షా అదీ సంపాదించుకున్న తర్వాత నూకాలు కులంవాళ్లు. దాన్ని వీడికిచ్చి మనువు చేసారు. అప్పట్నించీ వీడికి ఈ వూరే పుట్టిల్లు.

''పెడతాన్రా....కూడు మెక్కేసి త్ర్వాత మందు. ఆ ఎనక రాజమ్మ దగ్గిర కెల్దాం. నా కెరికనేదను కుంటన్నావేట్రా. ఈ మద్దిన రిక్షాతొక్కిన డబ్బులు సరిగ్గా తెత్తన్నావేట్రా నీ మందుకీ. ముండకే సరిపోటన్లేదు....అవున్నే నీ బుద్దెక్కడి పోద్ది" అంది ముత్యాలు.

'ఒహో రంగం బావుందే' అను కుంటూ వంగాను....ముందుకి.

"నాయాల. ఏటి పొద్దుటే పెట్టే సేవు"

''అవును పొద్దుటేటి. మద్దినాలేటినాకు. ఎప్పుడు పడితే అప్పుడేగదూ. దానగ్గిర కెల్దాం....అనంజికేనేదు బుద్ధి. ఎదవ నీ లాంటి వోడిదగ్గిర డబ్బులొడుక్కి నే వదుకూ అంతే. దాన్ని నూనుకోని మురిసి పోతున్నావు. నాకు తెల్దేటి'' విచిత్రంగా మాటాడ తుందది.

''నోరు ముయ్యేసే ఏడిసేవుగాని. నా యాల్ది. తాన్నాల్నించి మాపీశానుగుండే నీ మీదొట్టు.''

''నాకాడ పరాశికాలాడ మాకు.''


''మాపీనే ఎందుకు మూత్తానేటి. నా యాల్ది నీ బాబు సొమ్మేటన్నా నా కాడ దాపిబెట్టేవేటి....నన్ను గదమాయింత న్నావు. మల్లా అన్నావంటే మక్కలిరగ తన్నేత్తా. నోరుముయి కూడెట్టు.''

"నాయుడుగాడ్ని సూడ్రా. నీ కన్నా అర్మాయం సారాతాగుతాడా. ముక్కాటాడ తాడా. నీకులాగ పూటకో రాజమ్మకెల్తాడా నువ్వు వున్నావు ఎద్దులా తాగేత్తావు కడుగు తాగినట్టు. యింకా దాన్నగ్గిరేగదూ ఎప్పుడూను....ఎదవ'' బూతులు తిడు తుంది.

''నోర్మూయ్యే నాయాలా....యేటి కూత్తన్నావు మా బావు కూతలు నాయుడు గాది దగ్గిరికి పోయే....యెదవా....మీబాబు నాక్కట్టబెట్టేడు గాన్నే పోతే అడితో పోయిదానివి గందే. అం. నాకేటి మగ మారాజుని. నాలుగుసార్లు తాగుతాను. నలుగురు ముండల్తకెల్తాను.''

'ఎల్తావురా. ఎందుకెల్లవూ. ఆటలు సాగుతున్నాయి నీకు. నూరుమనవాడ్నే అడతాను. నువ్వెల్తే తప్పొచ్చింది గాదు గాని నానెల్తే తప్పేట్రా....అద్నే అట్టు కుంటాను.''

''ఏటి కూత్తన్నావు. పొద్దుట్నించి కూత్తన్నావు సూత్తన్నాను కూడెట్ట కుండా నాయాల'' అని లేచాడు. రంగం సరైన పద్ధతిలో ఉంది....అనుకున్నాను.




యింక చూడ్లేక త్రాగిన గ్లాసు ప్రక్కన పెట్టాను. అద్దంలో మొహం చూచి, మళ్ళీ నురుగు పెట్టాను గడ్డానికి. ధభీ దభీ మని చప్పట్లు.... గోల. గోలగా విన్పిస్తూన్నాయి. "ఆడదాన్ని గొడ్డుని బాదినట్టు బాదే సంస్కారానికి వీళ్లెప్పుడూ సిగ్గు పడరేమో" అనుకోని ప్రక్కకు తిరిగాను. "ఇదో సీన్."

రాజారావు మొండి గోడని ఎక్కి చూస్తున్నాడు. ప్రక్కనే లక్ష్మి.

"ఆః. దిగుదురూ. చూసేరు కాని" అంది లక్ష్మి దిగుతూ.

"ఏం. అలా చూడు దాన్నెలా బాదేస్తున్నాడో."

"అంతే తెలుసు.... అంతకన్నా ఎక్కువ చేస్తాడేమిటి వెధవ. ఎవరికైనా చేసేది చెప్తే కోపంగానే ఉంటుంది" అంది గాఢంగా.

"ఏం. ఏం చెయ్యాలి అలా అంటే."

"ఏం చెయ్యాలేమిటా. ఏం. వాడెత్తే తప్పులేదుగాని. అది మారుమను వాడ్తే వీడికి తప్పొచ్చిందేం పాపం....మీరు మాత్రం తక్కువతిన్నారేమిటి వాడి జాతేగా."

"ఏం.... వేషాలేస్తున్నా వేమిటి?"

''మీరు మాత్రం....ఆ జానకిని వెంటేసుకు తిరగడం లేదూ. నాకు తెలీదను కున్నారా.''

'యిదేలా వుంది సంస్కారం పేరుతో మోసగించబడ్డం' అనుకున్నాను.

''ఏడిశావ్ లే .... నోర్మూయ్ ...నీళ్ళు పడెయ్య వస్తున్నావు'' అన్నాడు. మాటలు విన్పిస్తున్నాయి సన్నగా ..గడ్డం. బరుకుతూన్నా ....నెమ్మదిగా మాటలు విసుర్లు నిప్పు రాజుతూందేమో

''నా ఖర్మ యిలా తగులడింది గావి మా బావని చేసుకుంటే యిలా తగులడుతుందా నా బ్రతుకు చింకిచేతులా ఉంది.... ఏమిటో ముద్దా ముచ్చటా. అత్తా, ఆడబడుచా, ఏకో నారాయణా, యింటంత చాకిరీ చేసుకోని చావాలి. ఆ కూలిముండ నయం నాకన్నా .'' లక్ష్మి అంటుంది

'మా ఆవిడ ఈవిడి గురించన్నది విజమేమో అన్పించింది!'

ఆడవాళ్ళకి పెట్టని ఆభరణమంటూ ఏదన్నా ఉంటే అది ఏడుపే'దాంతోనే సాధిస్తారేమైనా... గబగబా బరుకుతూన్నాను....గడ్డం....

''ఏమిటేమైంది నీకు, ప్రొద్దుటే.... దాన్నెందుకలా తిడుతూన్నావు. అదేం చేసింది'' లక్ష్మి పనిపిల్లని సాధిస్తూంది.... కోపం దానిమీద చూపిస్తూంది.

''అదేం చేసింది. ఎటొచ్చీ నా బ్రతుకే యిలా తగులడింది. పోనీ చచ్చానన్నా కాదు. పీడా విరగడైపోయేది. అదొచ్చి అన్నీ చేసిపెట్టును మీకు......నే నేం ఉన్నాను... దాని ముందు. ఆ అందగత్తె ముందు'' జాడించేస్తుంది.

''నోర్మూయ్ వెధవేడుపూ నువ్వూను' మొదట ఆ అమ్మాయిని చేసుకుందామన్న మాట నిజమే. తిరిగిన మాట వాస్తవమే. మరే దురుద్దేశం లేదు''

ఈ ఆకారానికి తోడు లవ్వరా అన్పించి నవ్వొచ్చింది

''నాకు తెలీదనుకున్నారేమో .... నాకన్నీ తెలుస్తున్నాయి. మీరు మొన్న దానింటికెళ్ళడం అదీను. కాంతమ్మత్త చెప్ప లేదేమో అనుకున్నారు....నాకూ కాస్త లోకజ్ఞానముంది. నేనూ చదువుకున్న దాన్నే' అంది రాగంతీస్తూ 'సంస్కారం బయట పెట్టుకోడంలా వుంది' అన్పించింది.

''నీకు తెలీదే నేనా పేళ..ఆ అమ్మాయి మా ఆఫీసులోనే కదూ పనిచేస్తుంది....ఆ అమ్మాయి పుట్టినోజంటేను వెళ్ళాను. అంతే కాంతమ్మ చెంటలు చేసిందన్న మాట యిక్కడకొచ్చి. ఎందుకేడుస్తావు. ఏమైపోయిందిప్పుడు. ఎవరైనా చూస్తే నవ్వగలరు' అన్నాడు

''ఏం. ఆవిడన్నడుగుతారా వెళ్ళి.... చాలు బాబూ చాలు. యిలా ఉండనివ్వండి యీ సంసారాన్ని నడివీధిలో పారెయ్య

కండి'' అంది ఏకుస్తూ. రంజుగా తయారైంది పరిస్థితి....'గెడ్డానికి ఫినిషింగ్' టచప్ యిస్తూ యిటు వైపుకు తిరిగి చూశాను....గబాల్ని బెల్లోసారి వాయించి, రిక్షా ఎక్కాడు నాగరాజు....నా కళ్ళు నూకాలు కోసం వెదికాయి..ప్రక్కనున్న కొయ్యకానుకొని 'కారం, నూనె ఆయింట్‌మెంట్‌లా పెడ్తూంది దెబ్బలు తగిన్న చోట....రయ్యిన తొక్కుతూ వెళ్ళిపోయాడు వాడు....'ప్చ్ పాపం' అనుకున్నాను నూకాల్ని చూసి ...ఎందుకో జాలి కలిగింది దాన్నా స్థితిలో చూసేసరికి. మళ్ళీ యిట్నుంచి రాగం తారాస్థాయినందుకుంది....ఏమిటో పీలగా, బక్కగా ఉన్నా. రాజారాం గొంతు మాత్రం కంచులా మ్రోగుతోంది....

''పో....పోతేపో. నీ యిష్టంవొచ్చిన దగ్గిరకి పో. నన్నేం ఉద్ధరిస్తావా. నేనేం ఎరగనంటే నమ్మవు....నీకు నమ్మకం కల్గించడం నా తరంకాదు....నువ్వేమైనా నేను చెప్పేది వినే పరిస్థితిలో ఉన్నావా? నీ యిష్టంవొచ్చినట్టు వాట్లాడుతూన్నావు'' అన్నాడు రాజారావు.

''అవును అంటాను. పది సార్లంటాను. అలాంటి వెధవల్తో కులికితే యింకా అంటాను. యిక్కడో క్షణముండను. నేను పుట్టింటికి పోతాను ఈ వెధవ గొడవేదో తేలింతర్వాతే వస్తాను—కావాలంటే లేకపోతే దాన్నే పట్టుకొని ఎన్నాళ్ళిలా గ్రంధం సాగిస్తారో అదీ చూస్తాను' అక్కణ్ణించి లేచిపోయింది....

'వీళ్ళకి సంసారం మీద ఎంతకుంచి అభిప్రాయముందో అర్థమవ్వతు ది'' చాలా వరకూ పోయిందే వీళ్ళ వరస ...చిలికి, చిలికి గాలివానైందనుకున్నాను ...హడావిడిలో గడ్డం గీసుకుంది....

''ఎన్నాళ్ళైనా అలాగే చేసుకుంటావు గాని, ఆఫీసు టైమయింది'' అన్న ఆవిడ మాటల్తో బయటకొచ్చాను.

''యిద్దరికీ ఒకటే సమస్య'' అనుకున్నాను....ఆఫీసు టైమయిపోయింది. గబగబా తెమిలి బయటకొచ్చేశాను.

* * *

సాయంత్రమైంది. గబగబా యింటికొచ్చేశాను. ఈ సమస్య ఎంతవరకూ వచ్చిందన్నది నాకు తెల్సేవరకూ నిద్ర పట్టేలా లేదు. అయినా మర్చిపోవాలని ప్రయత్నించాను ''ఏదైనా సమస్య ఏర్పడేవరకే అది పరిష్కారం అయ్యేది ఎప్పుడో'' అనుకున్నాను.

షార్ట్ ఏజ్

- భార్య దోమ: ఏమిటండీ! ఒక్కరోజుకే అలా మరీ బొత్తిగా చిక్కిపోయారు?

  భర్త దోమ: ఆ వెధవ పేషెంటుకి బ్లడ్‌షార్టేజని తెలియలేదోయ్.

—యు. పుష్ప. హైదరాబాదు-20.

బట్టలు విప్పి స్టాండుమీదుంచాను. మా శ్రీమతి కాఫీ పట్టుకొచ్చింది. కాఫీ త్రాగుతూ ఆమె కాఫీతోపాటు వేడిగా పట్టుకొచ్చే సంగతులు వినడం నాకు ప్రతీ రోజూ అలవాటు. యివ్వాళ దాని మొహంలో ఏదో చెప్పాలన్న ఆత్రుత కన్పిస్తుంది.... మొదలుపెడ్తేనే గాని చెప్పదు గాబట్టి "ఏంటోయ్ 'యివ్వాళేం జరిగిందో తెల్సా' అన్న శీర్షికలో ఏం విశేషాల్లేవా?" అన్నాను వ్యంగ్యంగా.

"ఊ.... చాలు సంబరం.... పరేగాని... యివ్వాళేం జరిగిందంటే" అంది.

"చెప్పు" అన్నానుత్సాహంగా.

"పక్కింటివాళ్ళేరూ" అంది.

"చాలా పక్కిళ్ళున్నాయి ...ఎవరూ?" అన్నాను.

"అదేలెండి రాజారావుగారు."

"ఏమైంది?" అ టాపిక్కొచ్చినట్టు.

"వాళ్ళావిడ్ని పుట్టింటికి పంపేశాడు."

"ఎందుకు?"

"అవిడికి తనిమీద బాగా అనుమానం వచ్చిందీ....అయినా యితనూ అలాంటివాడే లేస్తురూ....అ పిల్ల చాలాసార్లు ఏడుస్తూ మొత్తుకుంటూ అసలు విషయం చెప్పింది. ఎవర్తో జానకట ఆఫీసులో పన్జేస్తుందట ఎవరూరుకుంటారు .. కొన్నాళ్ళు పోతే తెల్సొస్తుంది" అంది

'ఎంత కథ అల్లారే' అనుకున్నాను. . అనుమానం శాన్నాళ్ళుంచేదిపిస్తూందన్న మాట అవిడ్ని.

అయినా నాకు మాత్రం మనసులో బాధగా ఉంది. చిన్న విషయాన్ని పెద్దగా చేసుకోవడం .. పెద్ద రాద్ధాంతం చేసుకోవడం....మళ్ళీ ఎప్పుడొస్తుందో యీవిడ. ఈ సమస్యకి పరిష్కారమెలా అవుతుందో—అంతవరకూ రాజారావు కష్టాలు తల్చుకు బాధపడ్తూ ...మళ్ళీ కిటికీ దగ్గిర కొచ్చాను. 'సెంటిమెంటల్ ఫూల్'లా.... క్రిందకోసారి చూద్దామనిపించింది....మళ్ళీ యిలాంటి గొడవలు చూస్తానేమో అనుకుంటూ చూశాను క్రింద చూసిన దృశ్యం ఆశ్చర్యమనిపించింది.

"యేంటాలీశం. .శీర సింగారించేవేటి. నాయాల్ది. మా బాగున్నావే. సరిగానీ. యే పినిమాకెల్దావే. యెక్కు బండి" అంటూ రిక్షా యెక్కిస్తూ రిక్షాలో యెక్కుతూన్న నూకాల్ని గబాల్ని ముద్దెట్టుకున్నాడు అది రిక్షాలో కూర్చుని సిగ్గుపడుతూంటే ముందుకు తొక్కుతున్నాడు రిక్షాని నాగరాజు

జంట చిలకల్లా ముచ్చటేసింది చూడ్డానికి....చాలా ఆనందంగా ఉంది. ఎంత చక్కగా కల్సిపోయారిద్దరూ....అనుకొని ప్రక్కకి తిరిగాను—

రాజారావు ?

కుతకుతా ఉడుకుతూన్న అన్నం గిన్నె దింపబోయి చెయ్యి కాలి ఎత్తేశాడు. అన్నం వరిగిపోయింది క్రింద. చూస్తున్నాడు

నా కళ్ళమ్మట నీళ్ళు తిరిగాయి.

ఉన్నత సంస్కార భావాలు గలవారే యిద్దరూ అయితే యెందుకలా జరిగిందనిపించింది.

వీధి చివరకు చూశాను....నూకాలు తల్లో పువ్వులు నవ్వుతూన్నాయి....రిక్షా తొక్కుతూ నాగరాజు నవ్వుతున్నాడు.... ఏదో మాటాడుతూ నూకాలు నవ్వుతూంది.

గబాల్ని లోపలికొచ్చేశాను.